www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 18, జూలై 2024 పేజీలు: 04



# ఎవడ్రా.. మనల్ని ఆపేది

- మైనింగ్ అధికారుల నీడలో మట్టి దందా
- చోద్యం చూస్తున్న అధికారులు
- సొమ్ము చేసుకుంటున్న జెసిబి ఓనర్

మాడుగులపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)-జులై 17:

మాడుగులపల్లి మండలం తోపుచర్ల గ్రామ పరిధిలో అక్రమంగా మట్టి దందా జరుగుతుంది. ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలించుకుపోతున్నారు. ఎక్కడి కక్కడే రెవిన్యూ, భూగర్భశాఖ అధికారులకు మామూలు ముట్ట చెబుతున్నరని ఆరోపణలున్నాయి. జెసిబి 15 ట్రాక్టర్ల సహాయంతో రూ.లక్షల విలువ చేసే మట్టిని సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ స్థలాల్లో మిగతా 2లో..



# అట్టహాసంగా శ్రీనివాస్‌గౌడ్ ప్రమాణస్వీకారం


## ఛైర్మన్‌తో పాటు వైస్‌ఛైర్మన్లు, డైరెక్టర్ల ప్రమాణం

- వర్గాలకు తావు లేకుండా హాజరైన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు
- ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే మేఘారెడ్డి, ఏఐపిసి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ ఆదిత్య రెడ్డి

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి:



వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బండారు శ్రీనివాస గౌడ్ అధికారికంగా బుధవారం ఎమ్మెల్యే మేఘారెడ్డి సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. వేద పండితులు నిర్ణయించిన సుముహూర్తానికి మేళ తాళాలలు, సన్నాయి వాయిద్యాలనడుమ అట్టహాసంగా మునుపెన్నడూ లేనివిధంగా మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ప్రమాణ స్వీకారోత్సవ సమయంలో సన్నాయి వాయిద్యాలు, కాంగ్రెస్ మిగతా 2లో..



# వ్యాపార సముదాయాలు పట్టణాభివృద్ధికి అలంకారప్రాయాలు

- వనపర్తిలో చందన బ్రదర్స్ షోరూమ్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

3వ పేజీలో..










# అట్టహాసంగా శ్రీనివాస్‌గౌడ్ ప్రమాణ స్వీకారం

(మొదటిపేజీ తరువాయి..)

నాయకులు, కార్యకర్తలు, రైతుల హర్షాతిరేకాలు పెల్ళుబికడంతో విశాలంగా ఉన్న మార్కెట్ యార్డ్ పరిసరాలన్నీ కరతాల ధ్వనులతో మార్మోగాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ స్థాయిలో అట్టహాసంగా అధికారికంగా కార్యక్రమం జరగడం ఇదే తొలిసారి. ఎమ్మెల్యే మేఘారెడ్డి ఇచ్చిన మాటకు అనుగుణంగా శ్రీనివాస గౌడ్ ను నియమించడంతో పాటుగా అన్ని మండలాలకు, అన్ని రకాల సామాజిక వర్గాలు ప్రాతినిధ్యం ఉండేలా మార్కెట్ కమిటీ కార్యవర్గాన్ని నియమించారని ప్రశంసలు అందుకున్నారు. జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉండగా ముఖ్యమంత్రితో అత్యవసర సమావేశం ఉండడంవల్ల చివరి క్షణంలో వారి పర్యటన రద్దు అయినట్లు తెలిసింది. శ్రీనివాస గౌడ్ ప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి, చిన్నారెడ్డి వర్గం అనే తేడా లేకుండా అన్ని స్థాయిల్లోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావడం గమనార్హం. మార్కెట్ కమిటీ పాలక కార్యవర్గానికి చిన్నారెడ్డి తనయుడు ఏఐపిసి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ ఆదిత్య రెడ్డి సభా ప్రాంగణానికి తన అనుచర ఘనంతో తరలి వచ్చి శ్రీనివాస గౌడ్ ను సన్మానించడంతో  అక్కడ ఊహించని రీతిలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.





# ఎవడ్రా మనల్ని ఆపేది

(మొదటిపేజీ తరువాయి..)

గాని, ప్రైవేటు స్థలాల్లో గాని మట్టిని తరలించాలంటే తప్పనిసరిగా భూగర్భఘనులశాఖ, రెవిన్యూ అధికారుల పర్మిషన్ తప్పనిసరిగా అనుమతి పొందాలి. ఒక్క క్యూబిక్ మీటర్ మట్టికి 42 రూపాయల చొప్పున సీనరేజ్ పన్ను చెల్లించాలి. కానీ ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తలలించకపోతున్నారు. ఈ అక్రమ దందా యదేచ్ఛగా జరుగుతున్న పట్టించుకోని నాథుడే కరువయ్యాడు. వేల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించకపోవడం గమనార్హం, ప్రశ్నించిన విలేకరులపై ఘర్షణకు దిగారు. ఈ విషయమై ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సాయిరెడ్డిని వివరణ కోరగా ఎవరైనా సరే అనుమతి లేకుండా మట్టి తరలించినట్టయితే నా దృష్టికి తీసుకురండి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తెలపడం జరిగింది.

# అన్నదాతల కళ్ళల్లో వెలుగులు

- నేడు రుణమాఫీకి విముక్తి
- రైతు వేదికల దగ్గర రైతులతో కలిసి సంబరాలు నిర్వహిద్దాం
- అంబరాన్నంటే సంబరాలు చేయాలి: ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

అన్నదాతల కళ్ళల్లో వెలుగులు నింపేలా రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి రైతులకు రుణమాఫీని విముక్తి చేయబోతుందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో రైతులు ప్రతి రైతు వేదికల దగ్గరకు ఎడ్లబండ్ల ర్యాలీతో వెళ్లి సంబరాలు నిర్వహించాలని అలాగే యువత మోటార్ సైకిళ్లతో ర్యాలీ నిర్వహించి ఘనంగా వేడుకలు జరపాలని కోరారు.

# అంబేద్కర్ హట్స్‌లో అంగన్వాడీ సెంటర్ ప్రారంభించాలి

- గత 30 సంవత్సరాలుగా ఇక్కడ నివసిస్తున్న వారికి పక్క ఇండ్లు నిర్మించాలి
- ఇక్కడ నివసిస్తున్న ప్రజలకు సంక్షేమ పథకాలను తక్షణమే అమలు చేయాలి
- అంబేద్కర్ హట్స్ అధ్యక్షులు సాంబ అశోక్

**ఫోకస్ న్యూస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 17:**

కంటోన్మెంట్ నియోజకవర్గం మూడో వార్డు అంబేద్కర్ హట్స్ లో అంగన్వాడి సెంటర్ ఏర్పాటు చేసి, ఇక్కడ గత 30 సంవత్సరాలుగా, 500 కుటుంబాలు నివసిస్తున్నామని, ఇక్కడి ప్రజలకు అనేక సమస్యలు ఉన్నాయని త్వరగా సమస్యలను పరిష్కరించాలని, అంబేద్కర్ హట్స్ అధ్యక్షుడు సాంబ అశోక్, ఎమ్మెల్యేను కోరారు. బుధవారం నాడు కంటోన్మెంట్ నియోజకవర్గం మూడో వార్డులో ఎమ్మెల్యే బస్తి పర్యటనలో భాగంగా అంబేద్కర్ హాట్స్ లో పర్యటించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సాంబ అశోక్ మాట్లాడుతూ... ఇక్కడ నివసించే వారికి పక్కా ఇండ్లు నిర్మించాలని, అదేవిధంగా 2వందల కరెంటు  యూనిట్ల పథకం అమలు చేయాలని, అంగన్వాడి సెంటర్ ను ఏర్పాటు చేయాలని, డ్రైనేజీ, మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందాని తెలిపారు. గతంలో కూడా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఎన్నోసార్లు మా సమస్యలను విన్నవించిన ఎవరు కూడా పట్టించుకోవడంలేదని, కంటోన్మెంట్ నియోజకవర్గంలో పేదల పరిస్థితి తెలిసిన వ్యక్తి శ్రీ గణేష్ తోనే తమ సమస్యలు సాధ్యమవుతాయని వారు ఆశ భావం వ్యక్తం చేశారు. బస్తిలో ప్రకటించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్, బస్తి వాసుల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బస్తి ప్రధాన కార్యదర్శి డి రంగన్న, బస్తీ మహిళలు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.








## తైక్వాండో కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన జమాల్ ను సన్మానించిన మసీదు కమిటీ అధ్యక్షులు

అచ్చంపేట నియోజకవర్గ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ జూలై 17

అచ్చంపేట పట్టణంలో పటేల్ ఫంక్షన్ హాల్ యందు నిన్న జరిగిన నాగర్ కర్నూల్ జిల్లా స్థాయి తైక్వాండో కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో గెలిచిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానము చేయడం జరిగినది. ఈ సందర్భంగా మొదటి బహుమతి పొందిన వారిలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన పట్టణానికి చెందిన ఆశ మూలల డాక్టర్ జమీల్ కుమారుడు జమాల్ లిటిల్ హార్ట్స్ స్కూల్ చందు ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించడం జరిగినది ఈ విద్యార్థికి అచ్చంపేట పట్టణ మసీదు కమిటీ అధ్యక్షులు సదర్ సిద్దిక్ కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించడం జరిగినది. అదేవిధంగా 19 నుండి 21 వరకు మంచిర్యాల జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి తైక్వా%శీ%డో కరాటే పోటీలకు జమీల్ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో హాజీ, మాజీ ఎంపీపీ రామనాథం ఎన్టీవీ రిపోర్టర్ తహార్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార సముదాయాలు పట్టణ అభివృద్ధికి అలంకారప్రాయాలు

**-వనపర్తిలో చందన బ్రదర్స్ షోరూమ్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



వ్యాపార సముదాయాలు పట్టణ అభివృద్ధికి అలంకార ప్రాయాలని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని కొత్తకోట రోడ్డులో బుధవారం చందనా బ్రదర్స్ షోరూమ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి పట్టణం దినదినాభివృద్ధి చెందుతూ ఉండడంతో కార్పొరేట్ స్థాయి షాపింగ్ మాల్స్ ఇక్కడికి రావడం ఎంతో శుభ పరిణామం అని అన్నారు. షాపింగ్ మాల్స్ ఏర్పడడం వల్ల స్థానికులకు ఉపాధి లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వనపర్తి పట్టణం మొదటి నుంచి బంగారు వ్యాపారానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని ఏళ్ల తరబడి బంగారం వ్యాపారం చేసే స్వర్ణకారులకు ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో వ్యాపారాన్ని కొనసాగించాలని చందనా బ్రదర్స్ యాజమాన్యానికి సూచించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మహేష్, సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# శివ పంచాక్షరి మంత్రం సర్వ శ్రేయస్కరం

**శ్రీ కాశీ జ్ఞాన సింహాసనాదీశ్వర జగద్గురువులు డాక్టర్ చంద్రశేఖరశివాచార్య మహాస్వామి కార్యక్రమంలో గరికపాటి నరసింహారావు ప్రవచనం**

నేటి పోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్) జులై : 17



శివ పంచాక్షరి కోటి జప యజ్ఞము మరియు సామూహిక ఇస్తే లింగార్చన మహోత్సవంలో భాగంగా నాల్గవ రోజు ఉదయము శ్రీ కాశీ జ్ఞాన సింహాసనాదీశ్వర జగద్గురువులు డాక్టర్ చంద్రశేఖరశివాచార్య మహాస్వామి వారి సాన్నిధ్యమున సాంఘిక ఇష్ట లింగార్చన మరియు పాదపూజ నిర్వహించడం జరిగింది.

అదేవిధంగా సాయంత్రం మహా సహస్ర అవధాని పద్మశ్రీ గరికపాటి నరసింహారావు గారు ప్రవచన కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఓం నమశ్శివాయ అనే పంచాక్షరి మంత్రము సర్వ శ్రేష్కరమని వారు వాక్యానించారు.

మహాత్మా బసవేశ్వరుడు మానవతా వాది అని అందరిని భక్తి మార్గంలో నడిపిన మహనీయుడని వారి అడుగుజాడలో వీరశైవ సమాజం చౌకి మఠం సమాజం వారు ఇలాంటి ఆధ్యాత్మికమైనటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషకరం అని సమాజం వారిని అభినందించారు. ప్రవచనంలో పాల్గొన్న గరికపాటి నరసింహారావు గారికి కాశీ జగద్గురువులు బసవేశ్వరుడి జ్ఞాపకను అందజేసి మంగళ ఆశీస్సులు తెలియజేశారు..

ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం చౌకి మఠం అధ్యక్షులు చీల మల్లన్న, ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం, గౌరవ సభ్యులు మరియు కార్యవర్గ సభ్యులు మహిళా గౌరవ సభ్యులు మరియు కార్యవర్గ సభ్యులు భక్త మహాశయులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ చిత్ర పటానికి పాలాభిషేకం

**- సంఘ భవన నిర్మాణానికి హామీ ఇచ్చిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

**- ఆర్ఎంపీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరీక్షించడానికి జీవో విడుదల చేస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్**

**- హర్ష వ్యక్తం చేసిన సంఘ నాయకులు రాష్ట్ర ఈసీ నెంబర్, జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్, మండల అధ్యక్షుడు ద్రోణాచారి, హుస్సేన్**

మిర్యాలగూడ జులై 17 (నేటి ఫోకస్ న్యూస్)



ఆర్.ఎం.పీ లు ఎదుర్కొంటున్న సమస్యలుపరిష్కరించడానికి, ఆర్.ఎం.పీ లకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వడానికి జీవో విడుదల చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదములు. రాష్ట్రంలోని వివిధ సంఘాలను ఏకం చేసి ఆర్.ఎం.పి, ప,ఎం,పీ సంఘాల ఉమ్మడి వేదిక ఏర్పరిచి నాయకత్వం వహిస్తున్న జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు రమేష్ కి, జన విజ్ఞాన కేంద్రం నాయకులు బ్రహ్మ రెడ్డికి, ముఖ్యంగా ప్రొఫెసర్ కోదండరామ్ కి, వీరి నాయకత్వంలో ఆర్.ఎం.పీ ల సమస్యలు పరిష్కరించి గుర్తింపు సాధించాలని లక్ష్యంతో కృషి చేసిన ఆర్.ఎం.పి, పి,ఎం,పి సంఘాల రాష్ట్ర నాయకులకు, అన్ని జిల్లాల నాయకులకు హృదయపూర్వక నమస్కారములు.

గతంలో 420 జీవో విధివిధానాల రూపకల్పన కృషి చేసినట్లుగానే నాయకులందరూ ఇప్పుడు కృషి చేయాలి. అలాగే గ్రామీణ వైద్య సంఘం మిర్యాలగూడ మండల ఆర్.ఎం.పి, పీ.ఎం.పీ లు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి భవన నిర్మాణ ఆఫీస్ కోసం సంఘ సభ్యులు వినతిపత్రం సమర్పించినారు. ఈకార్యక్రమంలో

రాష్ట్ర ఈ.సీ నెంబర్ మునీర్, మిర్యాలగూడ మండల అధ్యక్షుడు ద్రోణాచారి, ధర్మచారీ, డివిజన్ అధ్యక్షులు హుస్సేన్, డివిజన్ కార్యదర్శి, ఉబ్బని రవి కూతుబుద్దీన్, మండల కార్యదర్శి, లక్ష్మణ్, ధర్మాచారి, గౌస్పాశ, మంగ నాయక్, వేణు, శ్రీనివాస్, సైదులు, ఫుల్ లింగయ్య, శ్రీనివాసరెడ్డి, వెంకటేష్, ఇంకా వందమందికి పైగా ఆర్ఎంపీలు పాల్గొన్నారు.



## కలివేముల గ్రామంలో అంగరంగ వైభవంగా మొహరం సంబరాలు

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్) జూలై : 17

సంగారెడ్డి జిల్లా కంది మండలము కలివేముల గ్రామంలో బుధవారం నాడు మొహరం పండుగ సందర్భంగా కలివేముల గ్రామంలో.లాల్ సాబ్, అదేవిధంగా మక్త అల్లూరు గ్రామము నుండి. లాల్ సాబ్, అదేవిధంగా చర్లగూడెం నుండి. చాన్ సాబ్, ఈ యొక్క పీర్ల పండుగ అనేక గత సంవత్సరాల నుండి మక్త అల్లూరు లాల్ సాబ్ పీర్ ( సవారి)ఉదయాన్నే లేచి దాదాపుగా రెండు మూడు కిలోమీటర్ల కాలినడగతో డప్పు చప్పులతో వాయిద్యాలతో కులమతాలకు అతీతంగా హిందూ ముస్లిం అన్నదమ్ముల వలె చిన్నలు పెద్దలు గ్రామ ప్రజలు అందరూ సంతోషంగా భక్తిశ్రద్ధలతో పరుగులు తీర్చుకుంటూ కలివేముల గ్రామానికి చేరుకొని అదేవిధంగా చెర్లగూడెం గ్రామము నుండి చాన్ సాబ్ పీరు ( సవారి ) ఉదయాన్నే లేచి దాదాపుగా రెండు మూడు కిలోమీటర్ల దూరం నుండి ప్రజలు తండోపతండాలుగా డప్పు చెప్పులతో వాయిద్యాలతో ఆటపాటలతో కాలినడకతో కలివేముల గ్రామానికి చేరుకొని ప్రతి సంవత్సరము ఈ మూడు పీర్లు కలిసి ఊరంతా ఉత్సాహంతో ఊరేగింపు చేసుకొని ఈ గ్రామానికి చుట్టుపక్కల గ్రామాల నుండి పట్టణాల నుండి చేరుకొని ఈ జాతరలో పీర్ల ముక్కులు పీర్ల ఆశీర్వాదం తీసుకొని మొక్కులు చెల్లించుకుంటారు.

# పెద్ద పీరు చిత్రపటం గీసిన మూగ ఆర్టిస్ట్ ఆగామప్ప

సిర్గాపూర్ జులై 17(ఫోకస్ న్యూస్ పాతినిధి :



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామానికి చెందిన మూగ ఆర్టిస్ట్ (కళాకారుడు ) గుడూరి ఆగామప్ప బుధవారం మొహ రం పండుగ పార్వదనాన్ని స్మరిస్తూ పెద్ద పీరు బీబీ ఫాతిమా చిత్ర పటాన్ని గీసి ఔరా అనిపించాడు. ఇ పం దుగ హిం దూ ముస్లిం సోదరులు కుల మతానికి అథి తంగా జరుపుకునే పండగగా అందుకని మాటలు రాకున్నా తనకున్న చేతి కళతో ఇలా దైవ భక్తి చాటి పెద్దపీరు బీబీఫాతిమా చిత్రాన్ని గియ్యడం జరిగిందని అన్నారు.

# సిర్గాపూర్‌లో ఘనంగా మొహర్రం ఉత్సవాలు

**సిర్గాపూర్ జులై 17(ఫోకస్ న్యూస్ పాతినిధి :**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని గ్రామాలల్లో మొహర్రం పండగ ఉత్సవాలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. సిర్గాపూర్ గ్రామంలో పగటి సవారిలో హిందూ ముస్లిం సోదరులు అందరూ ఏక భావంతో కులామతాలకు అతితంగా మొహర్రం పండగలో పాల్గొని ఆలయ, కాలకు గజ్జెలు కట్టి మజ్నూ ఆట ఆడారు. ఇందులో వేశాదారణాలతో అందర్నీ ఆనందహెూత్సవలతో ఆకట్టుకున్నారు. అసలు మొహర్రం పండగ అంటే ఏమిటి..?

**మొహర్రం పండగ చరిత్ర:-**

మొహర్రం మాసం ఆరంభం రోజున ఇస్లామ్ నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. ఇది అరబ్బీ కేలండర్ యొక్క మొదటి నెల. ప్రాచీన కాలంలో అరబ్బులు (అరేబియాలోని యూదులు, క్రైస్తవులతో సహా) ఈ కేలండర్ ను వాడేవారు. ప్రాచీనకాలంలో ఆషూరా దినం, అనగా ముహర్రం యొక్క పదవతేదీని, అనేక సాంప్రదాయక గుర్తుల కనుగుణంగా పర్వముగాను పండుగగానూ జరుపుకునేవారు. పద్నాలుగు శతాబ్దాల క్రితమే ప్రజాస్వామ్యం కోసం, మానవ హక్కుల కోసం జరిగిన చరిత్రాత్మక పోరాటం 'మొహరం' ఈ పేరు వినగానే పీర్లు, నిప్పుల గుండాలు, గుండెలు బాదుకుంటూ 'మాతం' చదవటాలు గుర్తుకొస్తాయి. మొహర్రం జరిగే పది రోజులు విషాద దినాలే కాని, ఎంత మాత్రం పర్వదినాలు కావు.

సా.శ. 632లో మహమ్మద్ ప్రవక్త (స) పరమపదించారు. ప్రజలు ప్రజాస్వామ్య రీతిలో



తమ ప్రతినిధుల్ని ఖలీఫాలను ఎన్నుకోవాలి. హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్, హజ్రత్ ఉమర్, హజ్రత్ ఉస్మాన్, హజ్రత్ అలీ ఈ విధంగా ఎన్నికైన ఖలీఫాలే. ఇమామ్ హసన్, ఇమామ్ హుసైన్- ఇరువురు దైవ ప్రవక్త మహమ్మద్ (స) మనవలు. హజ్రత్ అలీ తనయులు. హజ్రత్ అలీ తరువాత ప్రజలు ఇమామ్ హసన్ను ప్రతినిధిగా ఎన్నుకొన్నారు. అప్పుడు సిరియా ప్రాంత గవర్నర్ మావియా. అతనిలో అధికార దాహం పెరిగింది. కత్తితో రాజ్యాన్ని హస్తగతం చేసుకోవాలని కుట్ర పన్నాడు. యుద్ధం ప్రకటించి ఇమామ్ హసన్ను గద్దెదించాలనుకొన్నాడు. యుద్ధంలో పాల్గొంటే అమాయక సోదర ప్రజలు ప్రాణాలు కోల్పోతారనే బాధాతప్త హృదయంతో రణ నివారణ కోసం ఇమామ్ హసన్ ప్రజలు తనకు కట్టబెట్టిన పదవిని త్యజించారు. మావియా కుట్ర ఫలించింది. అయితే కొద్ది వ్యవధిలోనే హసన్ విషప్రయోగానికి గురై హతులయ్యారు. నిరంకుశంగా మావియా తన కుమారుడు యజీద్ ను రాజ్యాధికారిగా అనంతరం నియమించాడు. ఇస్లామీయ ధర్మశాస్త్రాన్ని అనుసరించి సంప్రతింపులే సమస్యల విమోచనకు మార్గాలు. చర్చలకోసం ఇమామ్ హుసైన్ రాజధాని కుఫాకు బయల్దేరారు. యజీదు విషయం తెలిసింది. పాషాణ హృదయుడైన అతడు ఇమామ్ హుసైనన్ను మార్గం మధ్యలో అడ్డుకొని లొంగదీసుకోవడానికి సైన్యాన్ని పంపాడు. ఇమామ్ పరివారాన్ని కర్బలా అనే చోట అడ్డగించి యజీద్ ను రాజుగా అంగీకరించమని సైన్యాధిపతి హెచ్చరించాడు లేదా యుద్ధానికి సిద్ధపడమన్నాడు. మిత్రులు, కుటుంబ సభ్యులు, స్త్రీలు, పిల్లలు కలసి మొత్తం 72 మంది ఇమామ్ హుసైన్ వెంట ఉన్నారు. పది రోజులు యుద్ధం జరిగింది. ఇమామ్ హుసైన్ పరివారం స్వల్పమైనా వీరోచితంగా పోరాడి అశువులు బాసింది. పదోరోజు హుసైన్ ఒక్కరే మిగిలారు. శుక్రవారం మధ్యాహ్నం నమాజ్ కోసం శత్రువునడిగి కొన్ని నిమిషాలు అనుమతి పొందారు. ప్రార్థనలో నిమగ్నమై ఉండగా శత్రువులు భీరువులై ఇమామ్ హుసైన్ను వెన్నుపోటు పొడిచి సంహరించారు. మొహర్రం పది రోజులు విషాద దినాలు. తెలుగు ప్రాంతాల్లో, మరీ ముఖ్యంగా నిజాం పాలిత ప్రాంతాల్లో మొహర్రం పండుగను ముస్లిములే కాక అన్ని వర్గాల ప్రజలూ జరుపుకోవడం వందలాది ఏళ్ళుగా సాగుతోంది.



# శ్రీ మురళీకృష్ణ మందిరంలో ఘనంగా తొలి ఏకాదశి (శయన ఏకాదశి) పూజలు

**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)జూలై 17**

పట్టణ కేంద్రంలోని స్థానిక మురళీకృష్ణ మందిరంలో మాతృ మండలి సభ్యులు మా శెట్టి జమున ఆధ్వర్యంలో ఆషాడ శుద్ధ ఏకాదశి ( తొలి ఏకాదశి ) పండుగ ప్రాశస్త్యం సందర్భంగా ఆలయ పూజారి కాసోజు సాయినాథ్ శర్మ స్వామివారికి అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించిన పిదప ఆలయానికి వచ్చిన భక్తులకు వారి పేరు గోత్రనామాలతో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందించి స్వామివారి ఆశీస్సులు అందజేశారు. అనంతరం ఆలయ పూజారి కాసోజు సాయినాథ్ శర్మ ఆలయానికి వచ్చిన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ హిందువుల తొలి పండుగ తొలి ఏకాదశి ఈ పర్వదినంతోనే మన పండుగలు ప్రారంభమవుతాయని , ఈ ఏడాదిలోనే 24 ఏకాదశులు వస్తాయని, వీటిలో ఆషాడ శుద్ధ ఏకాదశి బుధవారం కావడంతో తొలి ఏకాదశి గా పిలుస్తారని అన్నారు. పురాణాల ప్రకారం శ్రీ మహావిష్ణువు క్షీర సాగరంలో శేషతల్పంపై నాలుగు నెలలపాటు శయనిస్తాడు కనుక శయన ఏకాదశి అని ఈ రోజు ప్రాచుర్యంలోకి వచ్చిందని అన్నారు. అంతేకాకుండా ఈ నాలుగు నెలలు

స్వామివారు పాతాళ లోకంలో బలి చక్రవర్తి వద్ద ఉండి కార్తీక పౌర్ణమి నాడు తిరిగి వస్తాడని పురాణ గాథ ఒకటి ప్రాచుర్యంలో ఉందన్నారు. ముఖ్యంగా ఈ ఏకాదశి రోజున ఒంటి పూట భోంచేసి శేష సాయి అయినా

లక్ష్మీనారాయణ మూర్తిని స్తుతిస్తే

కోటి పుణ్యాల ఫలం లభిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం అన్నారు. తొలి ఏకాదశి రోజంతా ఉపవాసం ఉండి రాత్రికి జాగారం చేసి మర్నాడు ద్వాదశి నాటి ఉదయం విష్ణుమూర్తిని పూజించి తీర్థ ప్రసాదాలను స్వీకరించి ఆ తర్వాత భోజనం చేస్తే జన్మజన్మల పాపాలు ప్రక్షాళనమవుతాయని వేదాలు పురాణాల ద్వారా ప్రసిద్ధి అయ్యాయని తెలిపారు. ఈ విధానాలను ఆచరించడం ద్వారా పూజకు పూజ ఆరోగ్యానికి ఆరోగ్యం మానవాళి మనుగడకు మేలు చేకూరుస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సుందర సత్సంగ్ సభ్యులు హనుమాండ్ల మోహన్ రెడ్డి, మా శెట్టి రమేష్, కూరపాటి వెంకటేశ్వర్లు, మాతృమండలి సభ్యులు కాళెపల్లి అన్నపూర్ణమ్మ, మాశెట్టి సరస్వతమ్మ, ప్రభుత్వ ఉపాధ్యాయులు చింతల సురేష్, మహానగరంలో న్యూస్ రిపోర్టర్ నాల్లం శ్రీనివాస్, తదితర భక్తులు పాల్గొన్నారు.

# కోలాహలంగా మార్కెట్ డైరెక్టర్ సురేష్ ప్రమాణ స్వీకారం

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రమాణ స్వీకార మహెూత్సవం కోలాహలంగా సాగింది. నూతనంగా ఏర్పడిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రమాణ స్వీకార మహెూత్సవం బుధవారం శోభాయమానంగా సాగింది. అందులో భాగంగా మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా నియమించబడిన ఆగుపోవు సురేష్ బుధవారం ఉదయం దళితవాడలోని కర్రెమ్మ పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కాలనీ పెద్దలతో కలిసి అంబేద్కర్ చౌరస్తాకు ర్యాలీగా వెళ్లారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడినుంచి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు వెళ్లిన ఆగిపోగు సురేష్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా ఎమ్మెల్యే మెగా రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పెద్దలు, నాయకులు, కార్యకర్తల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కౌన్సిలర్ బాపనపల్లి వెంకటేష్, కాలనీ వాసులు ద్యారపోవు యాకోబు, గంధం బుచ్చన్న, గడ్డం కృష్ణయ్య, గజ్జల రాజు, విశ్వం బాబు, బంకలి ఆంజనేయులు, సామెల్, కోయిలకొండ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# వృత్తికి వన్నె తెచ్చిన ఉన్నతోద్యోగి శ్రీనివాసులు

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

ప్రభుత్వ ఉద్యోగిగా తన వృత్తికి వన్నె తెచ్చిన ఉన్నతాధికారి చీర్ల శ్రీనివాసులు అని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ గా పనిచేసి ఇటీవల రిటైర్ అయిన వనపర్తి వాస్తవ్యులు శ్రీనివాసులును సాహితీ కళా వేదిక సభ్యులు ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ అతి సామాన్య కుటుంబంలో పుట్టి రెవెన్యూ శాఖలో ఉద్యోగాన్ని సాధించి అంచెలంచెలుగా ఉన్నత ఉద్యోగ బాధ్యతలు చేపట్టి ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొందిన ఉన్నతాధికారి శ్రీనివాసులు అని కొనియాడారు. తహశీల్దార్ గా, ఆర్డీవోగా, జిల్లా



అదనపు కలెక్టర్ గా ప్రజలకు ఆయన అందించిన సేవలు అమూల్యమైనవిగా వివరించారు. అంకిత భావంతో పనిచేసిన అధికారులు ఎప్పటికీ గుర్తుంటారని శంకర్ గౌడ్ చెప్పారు. సాహితీ కళా వేదిక సభ్యులు ఆయనను శాలువా పూలమాల జ్ఞాపికలతో సత్కరించారు. ఈనాటి కార్యక్రమంలో సాహితీ వేత్తలు జనజ్వాల, బైరోజు చంద్ర శేఖర్, సత్తార్, బండారు శ్రీనివాస్, పోచ రవీందర్ రెడ్డి, డా. శ్యాం సుందర్, గంధం నాగరాజు ,రామిరెడ్డి, రవికుమార్ యాదవ్, బుచ్చిబాబు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక మొహర్రం



**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)జూలై 17**

మండల వ్యాప్తంగా బుధవారం ఘనంగా మొహర్రం పండుగను ముస్లిం సోదరులు నిర్వహించడం జరిగింది. పట్టణ కేంద్రంలోనీ స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం పక్కన ఉన్నటువంటి పీరిల దేవాలయంలో మరియు మండలంలోని గుర్తురు గ్రామంలోనీ స్థానిక పీర్ల దేవాలయంలో పీరీలను ఘనంగా ముస్తాబు చేసి డప్పు సప్పులతో పురవీధులలో పీరిలను ఊరేగింపు నిర్వహిస్తూ ఘనంగా మొహర్రం పండుగను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మహమ్మద్ షబ్బీర్ అలీ, మహమ్మద్ జలీల్, మహమ్మద్ అమీర్ ల్లు సంయుక్తంగా మాట్లాడుతూ హిందూ ముస్లింల ఐక్యతకు పీర్ల పండగ చిహ్నమని తెలుపుతూ ఇరు తెలుగు రాష్ట్రాలతో పాట ప్రపంచం మొత్తం మొహరం పండుగను ఘనంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొంటూ ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం ముస్లింలకు మొహర్రం పండుగ నుండే నూతన సంవత్సరం మొదలవుతుందని నేల వంక కనిపించిన రోజు నుండి పది రోజుల వరకు మొహరం పండుగను నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగానే పిరిలను ముస్తాబు చేసి పట్టణ కేంద్రంలోని పురవీధులల్లో డప్పు చప్పులతో ఊరేగింపు చేస్తూ హిందూ,ముస్లిం సోదరులు కలిసిమెలిసి ఈ పండుగను ఘనంగా నిర్వహించడం జరుగుతుందనీ ఊరేగింపు చేస్తున్న సమయంలో గత సంవత్సరంలో భక్తులు తాము కోరుకున్న కోరికలు నెరవేరినందుకు పిరిలకు దట్టీలు, కొబ్బరి కుడకలు, పూలమాలలు వేసి తమ మొక్కల్ని తీర్చుకుంటారని పదవరోజు రాత్రి 11-30 ప్రాంతంలో మొహరం పండుగను ముగింపు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొహరం పండుగను గుర్తించి ప్రభుత్వం నుండి



నిధులను కేటాయించి ముస్లిం సోదరులను ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. గుర్తురు గ్రామంలో మొహరం సందర్భంగా స్థానికులు వేసిన వేషధారణ పలువురు చూపరులకు ఆనందాన్ని ఇచ్చింది. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఇస్లాం స్వామి గౌడ్ సింగారం రాజు సింగర్ కిరణ్ పంజాల రాజు జంపాల సందీప్ పూస ఐలయ్య పెండోట కిషన్ మహమ్మద్ రియాజ్ ముత్యం రాజు ఎండి. యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచలగిరి ప్రదక్షణకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు

◆ టిఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ పద్మవతి

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-జూలై 17:



తమిళనాడులోని అరుణాచలగిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతి కోరారు. బుధవారం ఆమె మాట్లాడుతూ గురు పౌర్ణమి సందర్భంగా జూలై 21న అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షిణకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును టీజీఎస్ ఆర్టీసీ వరంగల్-1 డిపో ఏర్పాటు చేయడం జరిగిందని, సర్వీసు నంబర్ 92222 గల సూపర్ లగ్జరీ బస్సు జూలై 19 న మధ్యాహ్నం 3 గంటలకు హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి జూలై 20వ తేదీన ఉదయం 6గంటలకు ఆంధ్రప్రదేశ్ కాణిపాకంలోని విఘ్నేశ్వరుని దర్శనం చేసి, మధ్యాహ్నం 1 గంటలకు వెల్లూరులోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దర్శనం అనంతరం సాయంత్రం 7 గంటలకు అరుణాచలం చేరుకుంటుందని, అరుణాచలేశ్వర స్వామి వారి గిరి ప్రదక్షిణ పూర్తయిన తర్వాత జూలై 21తేదీన అరుణాచలం నుంచి బయలుదేరి 22న ఉదయం శ్రీ జోగులాంబ అమ్మవారి శక్తిపీఠం సన్నిధికి వెళ్తుందని, అక్కడ దర్శనానంతరం హన్మకొండ కు చేరుకుంటుందన్నారు. అరుణాచల గిరి ప్రదర్శనను టూర్ ప్యాకేజీలాగా టీజీఎస్ ఆర్టీసీ అందిస్తోందని, ఈ ప్యాకేజీ ధరను ఒక్కొక్కరికి పెద్దలకు రూ.4500, పిల్లలకు రూ.3000 గా సంస్థ నిర్ణయించిందని, అన్ని సెస్ చార్జీలు టోలు టాక్సులు మరియు బోర్డర్ టాక్స్ కలుపుకొని టూర్ ప్యాకేజీగా అందిస్తున్నదన్నారు. ఈ సదుపాయాన్ని అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులు వినియోగించుకోవాలి. ఈ టూర్ ప్యాకేజీని సంస్థ అధికారిక వెబ్ సైట్ %ంటీఎశీఅశ్రీఱఅవ.ఱఅ% లో ముందస్తు రిజర్వేషన్ చేసుకోవాలని, సమాచారం కోసం 98663 73825, 7382855492 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## బీసీ కుల గణన ప్రక్రియను ప్రభుత్వం కాలయాపన

– బంటు వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ, (నేటి ఫోకస్ న్యూస్)-జూలై 17:



కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా బీసీలకు హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని దానికి అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోని బీసీల కులగణన ప్రారంభిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అవుతున్న దానికి సంబంధించినటువంటి విధివిధానాల అమలు చేయకుండా తాత్సారం చేస్తూ బీసీలను మోసం చేసే పని చేస్తుందని అన్నారు. వెంటనే కులగణనకి సంబంధించిన కమిటీ వేసి దాని విధివిధానాల రూపొందించాలని బంటు డిమాండ్ చేశారు.

# మొండి బకాయిలకే

# రుణమాఫా?

## చెల్లించిన అప్పులు తిరిగి ఇవ్వారా..

## మేమేం పాపం చేశాం అంటున్న రైతు బాధితులు

తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్ ప్రత్యేక ప్రతినిధి)-జూలై 17:



సన్న చిన్న కారు రైతులు బ్యాంకులలో 2018 ప్రారంభ సంవత్సరం నుండి తీసుకున్న రుణాలను మాఫీ చేయకుండా 2018 డిసెంబర్ నెలను ప్రామాణికంగా చేసుకుని రుణమాఫీ చేయడం ఏమిటని పలువురు రైతులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో రుణమాఫీ కాకుండా వడ్డీ అసలై కూర్చుండడంతో చేసిన మాఫీ పూర్తిగా అమలు కాక మిగిలిన మొత్తాన్ని బ్యాంకర్లు ఇబ్బంది పెట్టడంతో అప్పు మొత్తాన్ని రైతులు కట్టి క్లియర్ చేసుకున్నారు. కట్టని మొండి బకాయిల వారికే రెండు లక్షల రుణమాఫా మేము ఏమి పాపం చేశాము మాకు రుణమాఫీ చేసి బ్యాంకులో మేము చెల్లించిన అప్పు డబ్బులు మళ్లీ మాకు తిరిగివ్వరా అని పలువురు రైతులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అంతేకాకుండా రైతులు తమ పంట పెట్టుబడికి పెట్టుబడి ఖర్చులు పెరిగిపోవడంతో బ్యాంకులు ఇచ్చే రుణాలు సరిపోక ఇంకా పెంచి రుణాలు ఇవ్వమని బ్యాంకర్లను అడిగితే వారు నిరాకరించడంతో తప్పని పరిస్థితిలో తమ వద్ద ఉన్న బంగారాన్ని (పుస్తెలతాడును) సహితం తాకట్టు పెట్టి రుణాలు తీసుకున్న రైతులు రుణమాఫీలో గోల్డ్ లోన్ తీసుకున్న వారికి వర్తించదనే కారణంతో రైతులు బ్యాంకుల్లో తీసుకున్న గోల్డ్ లోన్ రుణాలను కట్టి క్లియర్ చేసుకున్న వారి పరిస్థితి, క్లియర్ చేసుకొని మా పరిస్థితి, ప%శీ%ట నష్టపోయి రోగాల బారిన పడి రెన్యువల్ చేసుకోలేని వారి ఆర్థిక పరిస్థితిని చూసి రెన్యువల్ నే ప్రామాణికం చేసుకోకుండా మా పరిస్థితులను పరిగణలోకి తీసుకొని రుణమాఫీ మాకు చేయరా మేమేమి పాపం చేసాము అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా 2018 ప్రారంభ తేదీని ప్రామాణికంగా చేసుకొని రైతులు తమ అప్పును క్లియర్ చేసుకున్న రైతులకు కూడ రుణమాఫీ వర్తించే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని పలువురు రైతు బాధితులు కోరుతున్నారు. అంతేకాకుండా ఈ విషయాలపై స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరుతున్నారు.

## ప్రభుత్వ పథకాలపై ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్న బీఆర్ఎస్ నాయకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

– శంతన్ రామరాజు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు

మహబూబాద్, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు)-జూలై 17:

ప్రభుత్వ పథకాలను హేళన చేస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టించి సమాజంలో అశాంతులు సృష్టిస్తున్న బీఆరెస్ నాయకులపై క్రిమినల్ కేసులు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు పోలీసులను కోరారు. రైతు రుణమాఫీతో పాటు ప్రభుత్వంపై అసత్యారోపణలు చేస్తూ కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతున్న బీఆరెస్ నాయకులపై శంతన్ రామరాజు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసాడు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ పదేండ్లు అధికారంలో వున్న బీఆరెస్ పార్టీ నేతలు అధికారం కోల్పోయిన కడుపు మంటతో రాష్ట్రంలో అలజడులు సృష్టిస్తున్నారన్నారు. పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు, ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా పరీక్షలు సైతం సక్రమంగా నిర్వహించలేని బీఆరెస్ నేతలకు ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదన్నారు. ప్రతి రోజూ ప్రభుత్వంపై విషం కక్కుతున్న కేటీఆర్, హరీష్ రావులు తమఓటమిపై పోస్టుమార్టం చేసుకుంటే మంచిదని ఎద్దేవా చేసాడు. పొద్దున లేసింది మొదలు ప్రభుత్వాన్ని పడగొడతాం అంటూ రేవంత్ రెడ్డిపై కారుకూతలు కూస్తున్న బీఆరెస్ నేతల్లారా మీరు 'కూలగోడితే కూలి పోవడానికి ఇది వరంగల్ సెంట్రల్ జైలు కాదు.. ఐదు కోట్ల ప్రజల గుండె చప్పుడు" అని సవాల్ విసిరారు. పదేండ్లు మీనిరంకుశ పాలనలో వున్న ప్రజలు ఇప్పుడు పచ్చగా ఉంటే చూసి ఓర్చుకోలేక జనం మధ్య చిచ్చుపెట్టి విద్యార్థులను, నిరుద్యోగులను, రైతులను రెచ్చ గొడుతున్నారని ఆగ్రహం వెళ్ళగక్కారు. ఆరు గ్యారంటీలను అపహాస్యం చేస్తున్న మీరు పదేండ్లు ప్రజలకేంచేశారో చెప్పాలని నిలదీశారు. మిగులు బడ్జెట్తో మొదలైన తెలంగాణ ప్రస్థానాన్ని అప్పుల కుంపటిగా మార్చి అవినీతి పాలన చేసిన మీ బ్రతుకులకు జైళ్ళే సరైనవని దుయ్యబట్టారు. మీరు చేసిన కరంటు దోపిడీకి శిక్ష తప్పదని అన్నారు. రైతు రుణమాఫీపై పిచ్చి కుక్కలు మొరిగినట్లు మొరుగుతున్న బీఆరెస్ నాయకులను ఎర్రగడ్డ పిచ్చాసుపత్రిలో చికిత్స చేయించాలన్నారు. మీరు చేసిన అరాచకాని పరాకాష్ఠ మీ ఓటమే అనే విషయాన్ని మర్చి పోయారన్నారు. తెలంగాణ ప్రజల సంతోషాన్ని కళ్లుండి చూడలేని, చెవులుండి వినలేని, నోరుండీ మాట్లాడలేని మిమ్మల్ని చూస్తుంటే జాలేస్తుందని అన్నారు. ఇకనైనా సోయి తెచ్చుకొని ప్రభుత్వంపై కుట్రలు కుతంత్రాలు నిందలు ఆపాలని లేకుంటే జనం చేతుల్లో పచ్చడి కావడం ఖాయమన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుగులోత్ రాములు నాయక్, నారాయణ్ సింగ్, గంద్రాతి మల్లేష్, గుంజే హన్మంతు, బొల్లు రాజు, రాము, కొండి సాయికిరణ్, రామరాజు ఉపేందర్, రావిశెట్టి చంద్రశేఖర్, ప్రవీణ్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

